



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సోమవారం 28 జులై 2025 పేజీలు 04

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్




## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్ :**
ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఆర్. పి. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ -సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మండలంలో 1 వేయి 509 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 2 వేల 806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు.

మిగితా.2లో

## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన సి ఆర్ టి - ఎస్ జి టి పరీక్ష

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో నిర్వహించిన సి.ఆర్.టి.- ఎస్. జి. టి. పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టి.జి. టి.డబ్ల్యూ.యు.ఆర్.జె.సి. (పి. టి. జి.- బాలుర), ఆశ్రమ పాఠశాల (బాలికలు)- ఆసిఫాబాద్ (స్పోర్ట్స్ స్కూల్) లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన సి.ఆర్.టి.- ఎస్.జి.టి. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, అత్యవసర సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతో పాటు పారిశుధ్యం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరిగిందని, ప్రశాంత వాతావరణంలో పరీక్ష కొనసాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిపిఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్ష కేంద్రాల్లో

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిపిఓ (గ్రామ పాలన అధికారులు), లైసెన్స్ సర్వేయర్ల నియామక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె అదనపు కలెక్టర్ (రెవెన్యూ)తో కలిసి పట్టణంలోని చాణక్య హై స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష గదుల్లో జరుగుతున్న పర్యవేక్షణ, అభ్యర్థుల హాజరు, నిబంధనలు పాటింపు, ప్రశ్న పత్రాల పంపిణీ వంటి అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిపిఓ పరీక్షకు మొత్తం 55 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా, 37 మంది మాత్రమే హాజరయ్యారని 18 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అలాగే లైసెన్స్ సర్వేయర్ పరీక్షకు 110 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 84 మంది హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీల్లో ఆర్డీవో రత్నకళ్యాణి, నోడల్ అధికారి ఆర్. సుదర్శన్, పర్యవేక్షకులు మోతీరాం, సూర్యారావు, రాజేశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన..జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ జులై 27 మేజర్ సూర్య న్యూస్:**
గ్రామ పాలన అధికారుల నియామకం , లైసెన్స్ ల్యాండ్ సర్వేర్ల అర్హత కోసం నలంద, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తనిఖీ చేశారు.



పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారుల పరీక్షలకు 51 మంది అభ్యర్థులకు గాను 48 హాజరయ్యారని 3 గైర్హాజరు అయ్యారని లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్ ల అర్హత పరీక్ష కు 155 మంది కి గాను 129 మంది హాజరయ్యారని 26 మంది గైర్హాజరయ్యారు తెలిపారు.ఆయన వెంట అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీవో స్రవంతి, ప్రత్యేక అధికారి రాజాలింగు ఎమ్మార్వో శ్రీనివాస్, డిటి ఇస్తార్, ల్యాండ్ సర్వేర్ అధికారి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి, పేకాట, మట్కా లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి

### - చనక-కోరాట ప్రాజెక్ట్ ను సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్



**ఆదిలాబాద్, జులై 27, సూర్య మేజర్ న్యూస్ :**
జైనథ్ మండలం లోని మహారాష్ట్రతో సరిహద్దులో ఉన్న చనాక కోరాట ప్రాజెక్టును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించి నది ప్రవాహ పరిస్థితులను పరిశీలించారు. పెన్ గంగా బ్రిడ్జి వద్ద నది ప్రవాహాన్ని పరిశీలించి యువత ఈతకు రాకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గం వైపు పయనించేలా కొరాట, గిమ్మ, తర్నం మూడు గ్రామాల ప్రజలు యువతతో పోలీసు మీకోసం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో భారీ వర్షాలు దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, బ్రిడ్జిల పైనుండి వరదలు ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటకుండా ఉండాలని, అత్యంత వర్షం పడినప్పుడు ఉరుములు వచ్చినప్పుడు చెట్ల కింద ఉండకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహారాష్ట్ర సరిహద్దులో అక్రమంగా దేశదారు తరలించకుండా ప్రజలు జిల్లా పోలీసు యంత్రాంగానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. గ్రామాలలో వీడీసీ వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని, విడిసి ల ద్వారా ఎలాంటి అక్రమ పరిస్థితులు నెలకొన్న దానికి జిల్లా పోలీస్ యంత్రాంగానికి తెలపాలని సూచించారు.

(మిగితా...2లో )

సూర్య
www.suryaa.com
సోమవారం 28 జులై 2025

# మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**



200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హాల్ ను స్వయం సహాయక సంఘాల సభ్యులు అవసరం మేరకు వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే మహిళా శక్తి భవన్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెల్లంపల్లిలో 25 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024- 25 సంవత్సరానికి గాను 6.76 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు,రుణభీమా పథకంలో 13 మందికి 30.17 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 4 మందికి 40 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీ నిధి పథకంలో 16.49 కోట్ల రూపాలు లక్ష్యం కాగా 6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో బెల్లంపల్లిలోని 47 వేల 500 మంది రైతుల ఖాతాలను 70 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో 32 వేల 891 మందికి లబ్ధి చేకూరిందని, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు పథకం కొరకు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల 565 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలుచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించి ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామని తెలిపారు.అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం చెక్కులు, రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు స్వయం సహాయక సంఘాల మహిళలచే ఏర్పాటు చేసిన వివిధ వంటకాల స్టాల్స్ ను పరిశీలించారు.తదనంతరం జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి మండల కేంద్రంలోని 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని



తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### యువత గంజాయి, పేకాట, మట్కా లాంటి వ్యసనాలకు

## దూరంగా ఉండాలి

### - చనక-కోరాట ప్రాజెక్ట్ ను సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులకు చదువు యొక్క ప్రాధాన్యతను తెలియజేసి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు.



ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రామాలలో గంజాయిని పండించకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గంజాయి వల్ల యువత భవిష్యత్తును కోల్పోతూ ప్రభుత్వ పథకాలు వర్తించకుండా ఉంటాయని గమనించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా యువత విద్యార్థులు జలపాతాలు, నదులు వాగులు వంటి వాటి వద్ద జాగ్రత్తలు వహించాలని, ఈతరానివారు వాటి వద్దకు వెళ్ళరకుండా ఉండాలని తెలిపారు. లోతట్టు బ్రిడ్జిల పైనుండి నీటి ప్రవాహం జరిగినప్పుడు వాటిని దాటకుండా ఉండాలని పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత చదువుతోపాటు క్రీడారంగంలో కూడా అభివృద్ధి చెందాలని మూడు గ్రామాల ప్రజలకు యువతకు మూడు వాలీబాల్ స్పోర్ట్స్ కిట్స్ అందజేసి ప్రోత్సహించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ డి సాయినాథ్, ఎస్సై గౌతమ్, గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



---

### రైతులకు సరిపడా

## ఎరువులను నిల్వ ఉంచాలి

### - ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్

**గుడిహత్నూర్ జూలై 27 మేజర్ సూర్య న్యూస్:**

ప్రాథమికవ్యవసాయ సహకార సంఘంకేంద్రాలలోరైతులకు సరిపడా ఎరువుల నిల్వలు ఉంచాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరి కిరణ్ అన్నారు. ఆదివారం ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని పరిశీలించారు.ప్రాథమిక సహకార కేంద్రాలలో అమలవుతున్న ఆన్లైన్ పేమెంట్ విధానం ఎరువుల నిల్వలు పంపిణీ గురించి ప్రాథమిక సహకార సంఘం సిఈఓ పండరీని అడిగి తెలుసుకున్నారు.అనంతరం రికార్డులను,గోదామును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ఎరువులను సక్రమంగా అమ్మాలని అన్నారు.ప్రాథమిక సహకార కేంద్రాలలో సరిపడా ఎరువుల నిల్వలు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులనుసూచించారు.ప్రతి ఎరువులదుకాణంలో గత వారపు




సగటుఅమ్మకాలను ఆధారంగా చేసుకుని రానున్న నాలుగు రోజుల అవసరాన్ని గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఇ-పిఓఎస్ మెషిన్ల ద్వారా ఎరువుల అమ్మకాల వివరాలను తన ఆధార్ కార్డుతో స్వయంగాపరిశీలించారు.సాంకేతికత వినియోగం ద్వారా వేగవంతమైన పారదర్శకమైన సేవలందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది పనితీరును ఆయన ప్రశంసించారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట ట్రైన్ కలెక్టర్ సలోని, ఆర్డిఓ స్రవంతి, జిల్లా సహకార అధికారి బి మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, తాసిల్దార్ కవిత రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి రమేష్,సహకారం సంఘం అధ్యక్షుడు ముండే సంజు కుమార్ సిబ్బంది బుద్దే కిషన్ తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రశాంతంగా ముగిసిన సిఆర్టి పరీక్ష

### - పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన ఐటిడిఏ పిఓ

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్** : గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్టి) నియామకం కోసం ఉట్నూర్ కెబి కాంప్లెక్స్ లో నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్త కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసిన 9 సెంటర్లలో



ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల, బీఎడ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సెంటర్లను సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్ తో కలసి పరిశీలించడంతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏపీఓ మాట్లాడుతూ పరీక్ష నిర్వహణకు మొదటి నుండి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 1:00 వరకు నిర్వహించిన పరీక్షకు 2651 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 2509 మంది విద్యార్థులు హాజరు కాగా,142 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం పరీక్షకు 94.64 శాతం హాజరు నమోదైందని తెలిపారు. పరీక్ష పకడ్బందీగా నిర్వహించడానికి తీసుకున్న చర్యలు సఫలమయ్యాయని అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసినట్లు తెలిపారు. అంతకు ముందు పరీక్ష కేంద్రాలకు వచ్చిన అభ్యర్థులను సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీడి అంబాజీ, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

### పెద్దపులి దాడిలో లేగ దూడ మృతి

**కాసిపేట, జులై 27,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ధర్మరావుపేట సెక్షన్ పరిధిలో వెంకటాపూర్ బీట్ రొట్టెపల్లి అటవీ శివారు ప్రాంతంలో మేతకు వెళ్లిన పశువులపై పెద్దపులి దాడి చేసింది. పెద్దపులి దాడిలో గోండు గూడ కి చెందిన కురిసేంగ అచ్యుత్ రావు యొక్క లేగదూడను చంపివేసిందని బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ తెలిపారు. బాధితుడికి నష్టపరిహారం త్వరలోనే చెల్లిస్తామని, అటవీ ప్రాంతంలోకి పశువుల కాపరులు, సమీప పంట చేనులో పనికి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెద్దపులికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తే అటవీ శాఖ వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని కోరారు. సమీప గ్రామాలలో డప్పు చాటింపును చేయించడం జరిగిందని తెలిపారు.

## నేడు నస్పూర్ కేజీబీవీ లో స్పాట్ అడ్మిషన్లు

**నస్పూర్, జులై 27, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 28వ తేదీన ఇంటర్మీడియట్‌కు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు, కేజీబీవీ స్కూల్ ప్రత్యేక అధికారి దుర్గం మౌనిక ఒక ప్రకటనలో తెలిపినారు. ఇంటర్మీడియట్ ఎంపీసీలో 10 సీట్లు ఆరవ తరగతిలో 10 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు నేడు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నస్పూర్ లోని, కేజీబీవీ పాఠశాలలో సంప్రదించాలని అన్నారు.

## నేరాల నియంత్రణ కోసమే కార్డెన్ సెర్చ్

### -రూరల్ సీఐ కుమార స్వామి

**కాగజ్నగర్ టౌన్ జూలై 27 సూర్య మేజర్ న్యూస్**

నేరాల నియంత్రణ కోసమే కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, అందులో భాగంగానే జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ( కార్డెన్ సర్చ్) కమ్యూనిటీ కాంటాక్ట్ వంటి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని కాగజ్‌నగర్ రూరల్



సీఐ కె.కుమారస్వామి అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ రూరల్ సర్కిల్ ఈజ్ గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుకోడ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కుమార స్వామి మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసమే పోలీస్ శాఖ పని చేస్తోందని అన్నారు.ఇదిలా ఉండగా కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిల్వ ఉన్న 800 లీటర్ల గుడుంబా పానకం మరియు రెండు బస్తాల ఇప్ప పువ్వు స్వాధీనం చేసుకొని నాశనం చేసినట్లు ఎస్ఐ కల్యాణ్ తెలిపారు. అలాగే సరైన పత్రాలు లేని 20 బైకులు, 2 ఆటోలు, 1 ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి గుడుంబా మరియు గంజాయి వినియోగంతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

## లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డుల పంపిణీ

**మందమర్రి, జులై 27, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆహార భద్రత (రేషన్) కార్డులను ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ పంపిణీ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు అనేది పేదల కల అని, రేషన్ కార్డులు లేక పథకాలకు దూరంగా ఉన్నవారికి ప్రభుత్వ నిర్ణయంతో పేదలకు ప్రయోజనాలు దక్కనున్నాయని తెలిపారు. నూతనంగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి గృహ జ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారికి రేషన్ కార్డు రాని పక్షంలో మరల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీష్, రేషన్ డీలర్ బి లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు, నీలం ఆనంద్, కాపురవు సతీష్, గోనిక వినయ్ కుమార్, నీలం రవి, సుధమల్ల శ్రీనివాస్, బేర నాగరాజ్, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మైనారిటీ పాఠశాల,కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బెల్లంపల్లి, జులై 27, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ఐదవ తరగతి మరియు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో చేరికల కొరకు మళ్లీ దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నీలు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తిగల మైనారిటీ విద్యార్థినులు ముస్లిం మరియు క్రిస్టియన్ ధ్రువీకరణ పత్రలతో పాఠశాల, కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలలో ఎంసెట్ శిక్షణ సైతం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.



విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. దరఖాస్తులకు గడువు చివరి తేది ఈనెల 31 వరకు ఉంటుందని తెలిపారు.

## ఇది ఝరి(బి) గ్రామస్తుల క(వ్య)థ-వంతెనను నిర్మించాలని గ్రామస్థుల విన్నపం

**తానూర్, జూలై 27,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామంలో వర్షాకాలం వచ్చిందంటే చాలు భయంతో వణికే పరిస్థితులు ఎదురవుతున్నాయి.ప్రతి



ఏటా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామానికి ఇతర గ్రామాలకు వెళ్ళే లోలెవెల్ వంతెన తీవ్ర వరద ఉధృతికి నీట మునిగి ఇతర గ్రామాలకు వెళ్లలేని దుస్థితి ఏర్పడుతుందని ఝరి(బి) గ్రామ,తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం వర్షాకాలంలో తీవ్రమైన వర్షాలు పడే నేపథ్యంలో లోలె వెల్ వంతెన ఉండడం వలన వరద ఉధృతికి లోలెవెల్ వంతెనపై ప్రజలు, వాహనాలు కొట్టుకుపోయేంత ప్రమాదకరంగా నీటి ఉధృతం ప్రవహిస్తుందంటున్నారు. వరద ఉధృతికి ప్రాణాలు చేతిలో పట్టుకొని వాగు దాటడం ప్రతి ఏట వర్షాకాలంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటడమే శరన్యాయమని గ్రామస్తులు అంటున్నారు. పాఠశాల,కళాశాలల విద్యార్థులు చదు వుల కొరకు తానూర్, భైంసా పట్టణాలకు వెళ్లి వచ్చే క్రమంలో ఇలా వర్షాలు పడడంతో వరద ఉధృతి తగ్గే వరకు ఆగాల్సిందే, అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లే క్ర మంలో గాని నిండు గర్భిణులు ఉన్నప్పటికియున వరద ఉధృతికి ప్రత్యా మ్నాయం లేక ప్రభావం తగ్గేంత వరకు ఆగాల్సిందేనని గ్రామ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వాగుపై బ్రిడ్జి నిర్మించి గ్రామస్తుల కష్టాలు తీర్చాలి కొన్ని సంవత్సరాలు గా ఎన్ని ప్రభుత్వాలు వచ్చిపోయిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంబంధిత శాఖ అధికారులు బ్రిడ్జి కొలతలు తీసుకెళ్లిన ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణం చేపట్టక పోవడం దురదృష్టకరమని గ్రామవాసులన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంయందు దయతలచి త్వరలోనే వంతెనను నిర్మించగలరని వేడు కుంటున్నామన్నారు.



## అరుణోదయ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### -వైభవంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు



**మందమర్రి, జులై 27, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి పట్టణంలోని అరుణోదయ ఉన్నత పాఠశాలలో 1999%-%2020 సంవత్సరంలో పదోవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మేదారంలోని శివసాయి సాయి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా 2012 గ్రూప్ ఫస్ట్ బ్యాచ్ కు చెందిన సౌత్, వెస్ట్ జోన్ హైదరాబాద్ సిటీ పోలీస్ డిసిపి జి చంద్రమోహన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హాజరయ్యారు. 25 సంవత్సరాల విరామం అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన వేడుకకు ఎక్కడెక్కడో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక్క చోట చేరి సందడి చేశారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలతో ఆత్మీయంగా పలకరించుకొని, గత స్మృతులను, పాఠశాలలో చేసిన అల్లరి పనులను స్మరించుకుని సందడి సందడిగా గడిపారు. సుదీర్ఘ విరామం అనంతరం బాల్య మిత్రులు అందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విజ్ఞానం, నైతిక విలువలు, విద్యాబుద్ధులు నేర్పి తమ జీవితాలను మలుపు తిప్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించిన విద్యార్థులు, పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ

## ఇచ్చిన జీవో నెం 282 ను వెంటనే రద్దు చేయాలి

**-సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి మరో పోరాటానికి సిద్ధమవ్వాలి-ఎస్సీ కేవస్ సిఐటియు బెల్లంపల్లి రిజియన్ కమిటీ సమావేశంలో నాయకుల పిలుపు-సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు-రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్**

**రామకృష్ణాపూర్,జులై27,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలోని రామకృష్ణపూర్ ఏరియా రజక వృత్తిదారుల సంఘం ఆఫీసులో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం బెల్లంపల్లి రిజియన్ కమిటీ సమావేశం వెల్పుల కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దూలం శ్రీనివాస్ ఎస్సీ కేవస్ రాష్ట్ర అధ్యక్షులు, సంకె రవి ఎస్సీ కేవస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, దుంపల రంజిత్ సిఐటియు జిల్లా కార్యదర్శి, అల్లి రాజేందర్ ఎస్సీఈయు కేంద్ర కార్యదర్శి గార్లు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు పెంచడంలో




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నా కార్మికులపై ములిగే నక్కమీద తాటికాయ పడ్డ చందంగా వేతనాలు పెంచకపోగా పనిగంటలు పెంచుతు 10 నుంచి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని జీవో నెం 282 ను రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేయడం కార్మికులను వంచించడమే. పాలకులు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వదిలి కనీస వేతనాలు పెంచి, పని గంటల పెంపు జీవోను వెంటనే రద్దు చేయాలి. పాలకులు చేసే కార్మిక వ్యతిరేక విధానాలపై కాంట్రాక్టు కార్మికులందరు మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్పుల కుమారి, గట్టు మహేందర్ ఎస్సీ కేవస్ శ్రీరాంపూర్ బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు, గందం రవి మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి, రాజశేఖర్ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి, నాయకులు పెద్దలచ్చన్న, కుమార్, కేశవ్, శారద, సంతోషిని, కళావతి, రాజేందర్, శ్రీధర్, రాజయ్య, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**కాగజ్నగర్ జూలై 27 సూర్యా మేజర్ న్యూస్**

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ.ఎస్.పి.సి) కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఆగస్టు 1న జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎస్.సి.ఎస్.టి.టి.యూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి చరణ్ దాస్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి పిలుపు ఇచ్చారు. ఆదివారం స్థానికంగా ధర్నా కు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పిఆర్సి ని ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డీఏ లను వెంటనే చెల్లించాలని,సిపిఎస్ ను రద్దుచేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ

**మందమర్రి, జులై 27, సూర్య మేజర్ న్యూస్**

జాతీయత భావాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా నెల చివరి ఆదివారం సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు హఫీజ్ ఉరు రెహమాన్ మాట్లాడుతూ ప్రతి నెల చివరి ఆదివారం రోజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా



కలిసి ఉండేందుకు ఈ పతాక ఆవిష్కరణ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మందమర్రి పట్టణ అధ్యక్షులు సొత్తుకు ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు అలం శంకర్, ప్రధాన కార్యదర్శి పాష, మండల నాయకులు నాంపల్లి వేణు, నిజాం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఆరోగ్యానికి హానికరం

**నిర్మల్,జులై 27,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని సిద్దిలకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాల పై వేసిన పోస్టర్లు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ పొగాకు బారినపడి ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ప్రజలు మరణిస్తున్నారని కావున విద్యార్థులు




పొగాకు,గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

## ఝరి-(బి),ఝరి తాండ గ్రామస్తుల ధర్నా

### - సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధికి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**తానూర్,జులై 27,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని ఝరి(బి),ఝరి తాండ గ్రామస్తులు బెల్తారోడా చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి, వారి సమస్యను నిరసన రూపంలో తెలియజేశారు. తమ గ్రామానికి చిన్న వంతెన ఉండడం వలన, కొద్దిపాటి వర్షాలకు, రాకపోకలకు ఇబ్బంది అవుతుందని, అటువంటిది గత మూడు రోజులుగా వర్షాలు కురవడంతో రాకపోకలు లేవని, అనారోగ్యాలకు గురవుతే, ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితి అని, ఉన్నత చదువుల కోసం తానూర్, బెల్తారోడ, బైంసా వెళ్లే విద్యార్థుల చదువులు అటకెక్కుతున్నాయని, పశువులకు గ్రాసం లేక ఇంటి దగ్గర విలవిలలాడుతున్నాయని వాపోయారు. ఉపాధ్యాయులు,ప్రభుత్వ అధికారులు సైతం గ్రామంలోకి సౌకర్యం లేక రాలేకపోతున్నారని,గత 20 సంవత్సరాల నుంచి ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకునే నాథుడు లేడు అని, ప్రభుత్వ అధికారులు ఇక్కడికి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదలమని భీష్మించుకొని రోడ్డుపై కూర్చోగా, కిలోమీటర్ల పొడవుగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ప్రతినిధులు డాక్టర్ సాప పండరికి గ్రామస్తులు వినతి పత్రం అందించగా, గ్రామస్తులతో సమూదాయించి మాట్లాడుతూ, ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ దృష్టికి తీసుకువెళ్లి""""పెద్ద వంతెన నిర్మించేటట్టు మా ఆర్గనైజేషన్ తరపున ప్రయత్నిస్తామని అనడంతో, ప్రజలు నిరసన విరమించి సంతోషంగా వెళ్లిపోయారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సిఐ మల్లేష్, తానూర్ ఎస్సై జుబేర్ పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ బైంసా మండల ప్రతినిధులు అడెల్లి సాయికిరణ్, గంధమొల్ల ప్రకాష్, గ్రామస్తులు మేకల ఈశ్వర్, బాబన్న, ఆసం మాధవ్, గజానన్ బొడ్డొల్ల, నాగనాథ్, తమ్మల్ల మాధవ్, వందలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## దేవిబాయి హాస్పిటల్ లో ఫర్టిలిటీ సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరైన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ జులై 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తా ఖానాపూర్ రోడ్డులో దేవిబాయి హాస్పిటల్ లో డాక్టర్ చంద్రిక నూతన ఫర్టిలిటీ (టెస్ట్ ట్యూబ్ బేబీ) సెంటర్ మరియు లాప్రోస్కోపిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్ ప్రారంభించారు. డాక్టర్ చంద్రిక, డాక్టర్ అవినాష్ మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు







తెలిపారు. సంతానం లేనివారు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా నిర్మల్ లోనే టెస్ట్ ట్యూబ్ సెంటర్ ను ప్రారంభించడం హర్షనీయమని అన్నారు. ఇందులో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, దేవరకోట ఆలయ చైర్మన్ శ్రీనివాస్, కాల్వ ఆలయ చైర్మన్ మహేందర్, ఇంజనీర్ సందీప్, అరవింద్, నరేష్ రెడ్డి, లింగన్న, చిరంజీవి, లింగరెడ్డి, నర్సారెడ్డి, సురేష్, తదితరులున్నారు.

## బీఆర్ఎస్ నేత కౌశిక్ రెడ్డి దిష్టిమ దగ్ధం

**రామకృష్ణాపూర్,జులై27, సూర్య మేజర్ న్యూస్**

సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నేత కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను క్యాతనపల్లి మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం దగ్ధం చేయడం జరిగింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళా నాయకురాలు పార్వతి విజయ, మాట్లాడుతూ.. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మీరు వెంటనే రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని మహిళా సమైక్య తరపున డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రజల మధ్యలో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నటువంటి రేవంత్ రెడ్డి పై మీరు బీఆర్ఎస్ ప్రభుత్వం దేనిపోని అబండాలు వేస్తూ ఆరోపణ, చేయడం జరుగుతుంది, ఈరోజు పేద ప్రజల కోసం



ఎన్నో పథకాలు తీసుకొచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి, పేద ప్రజలు మూడు పూటలా సన్న బియ్యం తింటారంటే ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం పది సంవత్సరాలు పరిపాలించిన మీరు ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా పేద ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేసి దోచుకొని దాచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన మీరు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని విమర్శించడం ప్రజలందరూ మిమ్మల్ని ఛీకుడుతా ఉందరు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధిని మెచ్చుకొని రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్ టెక్ విజయ, బెదిరి లక్ష్మి పద్మ, కల్పన, విజయలక్ష్మి, సీతా, రాజేశ్వరి, శారద, తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి.. ఏడుగురి అరెస్ట్

### రూ.38,150 స్వాధీనం, ఆరు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాల సీజ్

**మందమర్రి, జులై 27, సూర్య మేజర్ న్యూస్**

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేశారు. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి నగర్ లో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు శివ అనే వ్యక్తి ఇంటిపై పోలీసులు దాడి చేసి, ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద లభించిన రూ. 38,150 నగదు, ఆరు సెల్ ఫోన్ లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం పరచుకుని సీజ్ చేశామని తెలిపారు. తన నివాసంలో పేకాట ఆడేందుకు అనుమతినిచ్చి, వారి నుండి కమీషన్ వసూలు చేస్తున్న ఇంటి యజమాని శివపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అరెస్టు చేసిన వారిలో పట్టణంలోని పాలచెట్టు ఏరియాకు చెందిన కట్టా దుర్గారావు, విద్యానగర్ కు చెందిన పుడమ శివ, విద్యానగర్ కు చెందిన గరిక కుమార్, రామన్ కాలనీ కి చెందిన మేకల రాజశేఖర్, మారుతి నగర్ కు చెందిన కట్టా రమణ, విద్యానగర్ కు చెందిన తన్నీరు రవి, బెల్లంపల్లి బూడిదగడ్డ బస్తీకి చెందిన దాసరి నర్సయ్య లను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు



చేశామని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న ఏఎస్ఐ మిలింద్ కుమార్, కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, చైతన్య లను సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు.

## ఝరి- బి, ఝరి తాండ గ్రామస్తుల ధర్నా-బెల్తారోడా చౌరస్తాపై రాస్తారోకో

### -ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ప్రతినిధికి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**ముధోల్ జులై 27, సూర్య మేజర్ న్యూస్**

ఝరి బి-ఝరి తాండ గ్రామస్తులు ఈ రోజు బెల్తారోడా చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి, వారి సమస్యను నిరసన రూపంలో తెలియజేశారు. తమ గ్రామానికి చిన్న వంతెన ఉండడం వలన, కొద్దిపాటి వర్షాలకు, రాకపోకలకు ఇబ్బంది అవుతుందని, అటువంటిది గత మూడు రోజులుగా వర్షాలు కురవడంతో రాకపోకలు లేవని, అనారోగ్యాలకు గురైతే, ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితి అని, ఉన్నత చదువుల కోసం తానూర్, బెల్తారోడ, బైంసా వెళ్లే విద్యార్థుల చదువులు అటకెక్కుతున్నాయని, పశువులకు గ్రాసం లేక ఇంటి దగ్గర విలవిలలాడుతున్నాయని వాపోయారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు సైతం గ్రామంలోకి సౌకర్యం లేక రాలేకపోతున్నారని, గత 20 సంవత్సరాల నుంచి ఎన్ని సార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎవరు పట్టించుకునే నాథుడు లేడు అని, ప్రభుత్వ అధికారులు ఇక్కడికి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదలమని భీష్మించుకొని రోడ్డుపై కూర్చోగా, కిలోమీటర్ల పొడవుగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ప్రతినిధులు డాక్టర్ సాప పండరికి గ్రామస్తులు వినతి పత్రం అందించగా, గ్రామస్తులతో సముదాయించి మాట్లాడుతూ, ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ దృష్టికి తీసుకువెళ్లి పెద్ద వంతెన నిర్మించేటట్టు మా ఆర్గనైజేషన్ తరపున ప్రయత్నిస్తామని అనడంతో, ప్రజలు నిరసన విరమించి సంతోషంగా వెళ్లిపోయారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సిఐ మల్లేష్, తానూర్ ఎస్సై జుబేర్ పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి బైంసా మండల ప్రతినిధులు అడెల్లి సాయికిరణ్, గంధమొల్ల ప్రకాష్,గ్రామస్తులు మేకల ఈశ్వర్,బాబన్న, ఆసం మాధవ్, గజానన్ బొడ్డొల్ల, నాగనాథ్, తమ్మల్ల మాధవ్, వందలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

